

# కల్పన

'వై. రాంబాబు. సాయి'

“వహాశీయాగం గుర్రాలంటే మహాప్రసిద్ధి. ఎక్కడెక్కడి వాళ్ళూ కోటిపల్లి వచ్చి, గుర్రాలను కొనుక్కుపోతుంటారు. శివరాత్రి తీర్థం తరువాత గుర్రాల తీర్థం జరుగుతుందండీ ఇక్కడ. వహాళీ యాగం నుంచి మహాదొడ్డ గుర్రాలు వస్తాయిలెండి ! గుర్రాల తీర్థం కళ్ళారా చూడాలే గాని, ఎంత గొప్పకవైనా దాన్ని వర్ణించలేడు. ఇంక తీర్థానికి వచ్చే వాళ్ళంటారా —సిల్కు లాల్చీల ప్రభువులూ, జరీ కండువాల దొరలూ, మెలితిప్పిన గండు మీసాల జమీందారులూ, బంగారు పొన్ను కర్రలు చేతో ధరించిన ఆసాములూ.... ఎక్కడెక్కడి డబ్బున్న వాళ్ళూ గుర్రాలు కొనడానికి కోటిపల్లికి దిగుతారు....''

చెప్పడం ఆపి, ఆ పెద్ద మనిషి శ్రోతల నిద్దరనూ ఒకసారి పరికించాడు. వాళ్ళిద్దరూ తను చెబుతున్న మాటలన్నీ శ్రద్ధగా వింటున్నారన్న నమ్మకం కలిగాక తన కథనాన్ని అతడు కొనసాగించాడు.

''ఇప్పుడు మనం కూర్చున్న ఈ కోట దాదాపు నాలుగు వందల సంవత్సరాల క్రితం కట్టిందని ఇక్కడి వాళ్ళు అనుకొంటూ ఉంటారు. అసలు కోట కట్టించిన జమీందారెవ్వరో తెలియదు గాని తరువాత అక్రమంగా దానిని ఆక్రమించుకున్న జమీందారు సంగతి మీకు చెప్పాలనుకుంటున్నాను''

ఆయన ఎందుకాగాడో శ్రోతలిద్దరకూ అర్థమైంది. ఒక్కక్షణం పెద్దమనిషి ముఖం వంకా, బయట మేఘావృతమై భయంకరంగా మెరుస్తూ వర్షిస్తున్న ఆకాశం వంకా చూచి, ''ఇంతకూ మీ పేరేమిటో చెప్పారు కాదు'' అన్నాడతను.

పెద్ద మనిషి నవ్వి, తన పేరు చెప్పాడు— ''వెంకట్రామయ్య.''

వెంకట్రామయ్యకు దాదాపు మూడు పదులు వయస్సు ఉండవచ్చు. మెలితిప్పిన మీసాలపైన అతని దక్షిణ హస్తం దాదాపు ప్రతి నిమిషమూ నాట్యమాడుతూనే ఉంది. ఆరోగ్యవంతమైన అతని శరీరానికి అచ్ఛాదనేమీ అవసరం లేదన్నట్లు ఒక మిలియారన్ బనియను మాత్రం ఒంటి మీద ఉంది. ఎర్రపంచె ప్రౌఢదనానికి, పెద్దరికానికి చిహ్నంగా అతనికి నిండుదనాన్ని కలిగిస్తున్నది.

వెంకట్రామయ్య తన పేరు చెప్పినప్పుడు నవ్విన నవ్వులో, చూచిన చూపులో తళుక్కుమన్న గర్వరేఖ— పేరు చెప్పిన తీరులో ద్యోతకమైన అహంభావం చూచి మనస్సులో జుగుప్స కలిగింది శ్రోతలలో రెండవవారికి.

''మీ పేరు ?'' అడిగాడు, అట్లా నవ్వుతూనే వెంకట్రామయ్య.

బయట హోరున వర్షం కురుస్తూనే ఉంది. గాలి తీవ్రత అంతకంతకూ హెచ్చుతున్నదే కాని కొంచెం కూడా తగ్గలేదు.

''నా పేరు విశ్వనాథరావు. విశాఖపట్నంలో ఆయిల్ కంపెనీలో పని చేస్తున్నాను. మొన్న మొన్ననే వివాహమైంది. ఈమె నా భార్య— కల్పన. గోదావరి చూడాలని వచ్చాం'' అన్నాడు.

కల్పన తల వాల్చుకుని దూరంగా వర్షపు నీరు ప్రవహిస్తున్న వేపు చూస్తోంది. వాతావరణం భయంకరంగా ఉండడమే గాక, నిర్జనమైన ఆ ప్రదేశం ఆ రాత్రి వేళ మరింత భయావహంగా ఉంది. తిని, తిరికగా కూచుండక, అనవసరంగా ఇక్కడకు వచ్చామా అనిపించింది కల్పనకు. ఆకాశ కాంత గుండెలో మెరుపుల్లాగానే కల్పన హృదయాకాశంలోనూ భయశంపాలతలు మెరవ సాగాయి. ఆమె పదునెనిమిదేళ్ళ బంగారుకొమ్మ. విశాఖలో పుట్టి పెరిగినా నేటి అతి నాగరకతకు గాని, కోటిపల్లి గ్రామీణతకు గాని అలవాటు పడని స్వభావమామెది. వివాహమై ఈ రోజుతో పది. గోదావరీ నదీమతల్లిని చూడాలన్న కోర్కెతో దంపతులిద్దరూ సుందరపల్లి చుట్టాలింటికి వచ్చారు. గోదావరిని చూచి తిరిగి వెడుతూ, దారిలో తీవ్రమైన తుఫానుకు చిక్కుకుని పాతకోటలో తలవాల్చుకోవలసి వచ్చింది.

''అమ్మాయిగారేదో ఆలోచిస్తున్నారు కాబోలు —మీ ఆలోచనలన్నీ అక్కడ ఆపి, నే చెప్పేది వినండి....'' అంటూ చెప్పడం ప్రారంభించాడతను.

''నేను చెప్తున్న కథకు నాయకుడు బంగారురాజు. బంగారురాజు పేరెత్తితే చాలు ఇప్పటికీ ఈ కోటిపల్లి ప్రాంతాల వాళ్ళు గజగజ లాడతారు. ఆయన అక్రమంగానే ఈ కోటను ఆక్రమించుకున్నాడట ! కోటలో పురుషులెవరూ లేకుండా చూచి, ఆడవాళ్ళతో సహా కోటను తన స్వాధీనం చేసుకుని, తన బలగంతో కోట యజమానులను మట్టు పెట్టించాడని చెప్పుకుంటారు. అటువంటి దుర్మార్గుడు రాజు. అప్పటికి కొత్తకోట కట్టలేదు. కొత్తకోట అంటే చూశారా— దాదాపు దీనికి తిన్నగా మూడు మైళ్ళ దూరంలో ఇదే స్థితిలో మరొక కోట మీకు కనిపిస్తుంది. అది ఈయన హయాంలోనే కట్టించాడు కాబోలు....''

విశ్వనాథరావు కథకు అడ్డువచ్చాడు.

''మీరీ కథ ప్రారంభించడంలోనే గమ్మత్తుగా ఉంది. అసలు విషయం ఏదో దూరంగా ఉంచి, వూరికే కథా ప్రారంభంలోనే ఉండి పోయారు. నాకు సాహసిక నవలలంటే చెప్పలేనంత పిచ్చి. ఆ నవలల్లో కనిపించే మాదిరిగా ఈ కోట— ఈ వాతావరణం— మీరు కథ చెప్పే తీరు చూస్తుంటే నా మనస్సు వూరికే వెర్రి ఉత్సాహంతో పొంగి పోతోంది.... కానివ్వండి'' అన్నాడు విశ్వనాథరావు, లాల్చీ జేబులో సిగరెట్ పెట్టె కోసం చేయి పెట్టి.

''మీ ఉత్సాహం చూస్తే నాకూ సరదాగానే ఉంది. అసలు— కథలో మన జమీందారే సరదా పురుషుడు. ఆయన ఆజానుబాహువు. గిరజాల జుట్టు— బయటికి ఉబికి వచ్చిన కళ్ళు— పొడు గాటి ముక్కు— సన్నగా మెలితిరిగిన మీసం— సన్నని పొడుగాటి అంగీ— కుడి చేతిలో మందు సీసా, ఎడమ చేతిలో పొడుగాటి చుట్ట. బంగారు రాజు దర్శనం సాధారణంగా ప్రజలకు కలిగేది కాదట ! ఎప్పుడూ ఆయన మందులోనే స్నానం చేస్తూ ఉంటే తీరికెక్కడ దొరుకుతుందండీ ! ఇంతే కాదు— మరో సద్గుణం కూడా ఉంది....''

విశ్వనాథరావు లేచి నిలబడి, ''ఆగండి. వెంకట్రామయ్యగారూ ! ఆ చప్పుడేమిటి ?'' అన్నాడు, కోటలోపలికి చూస్తూ.

వెలుగుతున్న క్రొవ్వత్తి ఆ ప్రదేశానికి ఒకింత వెలుగును ప్రసాదిస్తున్నది గాని, కోటంతా చీకటి గుయ్యారంలా ఉంది. కల్పన కోటలోపలికి దృష్టి సారించింది. వాళ్ళు ముగ్గురూ కోట సింహద్వారానికి ప్రక్కగా నున్న ఒక వితర్దిపై కూచున్నారు. దాదాపు కోటంతా శిథిలావస్థలో ఉంది. కూలిన గోడలు చెరగి పోయిన నాటి వైభవానికి చిహ్నంగా నిలిచి ఉన్నాయి. శృంగారం వెల్లివిరిసిన గదుల్లో నేడు విరిగిన గోడల పెల్లలు, బూడిద, బూజు, సాలె గూళ్ళు భయంకర రూపాన్ని ఆపాదిస్తూ, జుగుప్సాకరమైన దృశ్యం కళ్ళెదుట నిలబడుతూ ఉంది. అక్కడక్కడ పిచ్చి మొక్కలు, తాటిమట్టలు, ఉత్తరేణి మొక్కలు నానా భీభత్సంగానూ అలముకుని ఉన్నాయి. చీకటి మాటున దాగి ఉన్న ఈ శిథిలమైన కోట తాలూకు దృశ్యాలు మెరపుల వల్ల అప్పుడప్పుడు కనిపిస్తూ, మరింత భయాన్ని కలిగిస్తున్నాయి.

వెంకట్రామయ్య కూడా ఆ శబ్దం ఏమిటో వినాలని చెవులొగ్గాడు. కల్పన భయాందోళనలతో కూడిన మనస్సుతో ఆ శబ్దం వినాలని యెదురు చూస్తూ ఉన్నది, కోటలో— ఆ భయంకర వాతావరణంలో ఒకస్త్రీ వికటాట్టహాసం లీలగా వినవస్తున్నది. కంచుఢక్క పగిలిన శబ్దంతో ఉపమింప దగ్గ ఆ వికటహాసం— దానితో బాటు కొన్ని మాటలు... ''రా! రా! నీ పీకనులిమిచంపుతా— కోటిపల్లి ముత్యాలమ్మ నిన్ను మింగుతుంది రారా !''

విశ్వనాథరావు గుప్పిళ్ళు బిగించాడు. అతని శరీరం గగుర్పొడిచింది. మనస్సు వెర్రి ఉత్సాహంతో శరీరంపై వణుకు కలిగిస్తోంది. ''వెంకట్రామయ్యగారూ ! ఆ స్త్రీ— పాపం— ఎవరి చేతుల్లోనో పడి...''

వెంకట్రామయ్య కహకహ నవ్వాడు. ఆ వెకిలి నవ్వు కల్పనలో భయాన్ని, విశ్వనాథరావులో ఆవేశాన్ని పెంపొందించాయి. ''కూర్చోండి. విశ్వనాథం గారూ ! మీరు వూరికే ఆవేశ పడొద్దు. ఆ కథే మీ కిప్పుడు చెబుతున్నాను....''

విశ్వనాథరావు కూర్చున్నాడు. అతని శరీరం ఇంకా వణకుతూనే ఉంది. కల్పన అతని చేతిని స్పృశించి— ''ఆవేశం పెంచుకోకండి— ఇది కూడా ఒక కథే'' అంది, ఆతన్ని మామూలు స్థితిలోనికి తేవాలని.

కోటలో సద్దు మణిగింది. బయట వర్షం కుంభపోతగా కురుస్తూనే ఉంది. విశ్వనాథరావు టైమ్ చూచుకున్నాడు. దాదాపు తొమ్మిది గంటలైంది. ఈ వర్షం వదలేవిధం కనిపించడంలేదు. ఇంక ఈ రోజుకు తాము కాకినాడ చేరతామనేది అసంభవం. బయలుదేరడానికి వర్షం తగ్గాలి. చెడి పోయిన కారును బాగు చేయాలి. రాత్రికి రాత్రి అది అసంభవం.

''చెప్పండి—'' అన్నాడు విశ్వనాథం.

ఉత్సాహంతో వెంకట్రామయ్య కథనం సాగించాడు.

* * *

బంగారు రాజా ఖులాసా పురుషుడు. అతనికి

క్రొత్త మీద చెప్పలేనంత మోజు. అతను పెలకో మాళియాగం గుర్రాన్ని మార్చినట్లే రోజుకో స్త్రీని మార్చగల దౌర్భాగ్య గుణాన్ని అలవాటు చేసుకున్నాడు. మద్యంతో ఎరుపెక్కిన అతని కనులకు నవనవలాడే మదవతి దర్శన మిస్తేగాని, అతనికి ప్రొద్దు గడవదు. కథల్లో మాదిరి అతని ఈ కామ యజ్ఞానికి ఎక్కడెక్కడి నవయువతులూ ఇంధనాలుగా తేబడుతూ ఉండేవారు. బంగారు రాజు కుడిభుజం సింగడు. భీముని వంటి సింగని పేరు అందరికీ సింహస్వప్నం. వాడికి చిలకలవేటలో రాను రాను చెప్పలేనంత చాతుర్యం ఏర్పడింది.

రోజులీ విధంగా జరుగుతూండగా గుర్రాల తీర్థం వచ్చింది. కోటిఫలిలో కోటానుకోట్ల గుర్రాలు దిగాయి. గోదావరి ఒడ్డున విశాలమైన మైదానంలో గుర్రాలను తీసుకు వచ్చిన ప్రజలు విడిది దిగారు. గంగవరం, విజయ రాయుడు పాలెం, పెద్దపురప్పాడు, పాతర్లగడ్డ జమీందారులు తమ భట సముదాయంతో దిగారు. జగన్నాధపురం, కాకినాడ ప్రభువులు, కోటిఫలి దొరవగైరా పెద్దలు తీర్థంలో మంచి గుర్రాల నెన్ను కోడానికి వచ్చారు. బంగారు రాజుగారికి ఒకసారి తీర్థానికి వెళ్లిరావాలని బుద్ధి పుట్టింది. ఏ నాడూ మేడ దిగని ప్రభువు మద్యపాన మాంద్య హృదయంతోనే తూలుతూ, మెట్లుదిగాడు. రథమెక్కాడు. అతనికి అప్పుడు ప్రకృతి నవ వధువులా సాక్షాత్కరించి, ఆహ్లాదాన్ని కలిగించింది. తీర్థంలో తేరు దిగిన బంగారు రాజు— ప్రక్కనే స్వామి భక్తుడై చేతులు జోడించి నిలిచిన సింగని వెంట, తీర్థం లోపలికి నడక సాగించాడు.

ఆ తీర్థ మెట్లా ఉన్నదయ్యా— తలపాగాల వారూ, జరీ అంచు కండువాలవారూ— పొన్ను కర్రల వారూ, పొడుగాటి చుట్టల వారూ, కిర్రు చెప్పులవారూ, పొడుగు అంగీలవారూ.... ఓహో! ఆ నాటి తీర్థం చూడ ముచ్చటగా ఉంది. ఉత్సాహం వెల్లివిరిసిన జనసందోహంతో వరదవచ్చిన గోదావరిలా ఉంది. అశ్వఘోషలతో మరింత హడావిడిగా కనిపిస్తూ ఉంది. నడుస్తున్న బంగారు రాజు చటుక్కున ఆగిపోయాడు. దొర ఆగిపోయాడని సింగడూ ఆగాడు. కారణమేమిటని కన్నెత్తి చూస్తే —ఎదురుగా గుర్రాలమ్మే పెద్ద మనుషుల్లో ఒక చిన్నది. వయసులో చిన్నది. అందంలో మిన్నయైనది. కవ్వించే కన్నులు కలది. అస్తినాస్తి విచికిత్సాలోదరి.

"సింగా!"

"ప్రభూ!"

"ఆ చిన్నదాని సోయగ మేమిరా!"

"చిత్తం ప్రభూ!"

"మనసు బరువెక్కుతున్నదిరా!"

"ప్రభూ!"

"చూడరా సింగా! ఇది ఈ రాత్రికే...."

"దొరా!...." సింగడి గొంతు వణకింది.

బంగారురాజు మరి ఒక్క క్షణమైనా అక్కడ ఆగలేదు. రథమెక్కి కోటకు తిరిగి వచ్చాడు. మేడెక్కి, మెత్తని శయ్యపై వ్రాలి, ఒక సీసా త్రాగాడు. చుట్టపై చుట్ట పీల్చాడు.

సాయంకాలమైంది. పాపంలాగా చీకటి అలివ్వు

# కల్పన

కుంది. కోటలో దీపాలు వెలిగాయి. మేడపై మహారాజుకు తెలివిలేదు. తాగిన మైకంలో పడి ఉన్నాడు. అర్ధరాత్రి వేళ సింగడు వచ్చి లేపాడు. బంగారు రాజు మత్తుగా కళ్లెత్తి చూచాడు.

"ఏమిరా సింగా!"

"చిలకను తెచ్చాను దొరా!"

ఫకాళించి నవ్వాడు బంగారు రాజు.

"భళిరా సింగా! మహ మంచి బంటువురా! ఇదిగో కానుక—" ఒంటి నున్న బంగారు గొలుసు సింగడి చేతుల్లోకి విసిరాడు.

సింగడు గొలుసును కళ్ల కద్దుకొని, బొడ్డున దోపుకుని, "దొరా! ఆ గదిలో—" అన్నాడు సెలవు తీసుకుంటూ.

* * *

ఫెళ ఫెళ ఆకాశం ఉరిమింది. వర్షం కుండపోతగానే ఉంది. బయట నుంచి వర్షం నీరు విరిగిన సింహద్వారపు గడప గుండా లోపలికి పారివస్తున్నది. కూర్చున్న అరుగు చుట్టూ నీరు చేరింది.

కథ ఆపి, వెంకట్రామయ్య చుట్ట వెలిగించు

కొడుకు: అమ్మా! పాపం ఆ ముసలివానికి ఒక బేడ వుంటే ఈయవే.

తల్లి: ఎవరబ్బాయి ఆ ముసలివాడు?

కొడుకు: మిఠాయి అమ్మే ముసలివాడే.

పి. సుబ్రహ్మణ్యం (కీళవట్టు)

కున్నాడు. చేతిలో సిగరెట్ పిక్క నీటిలోకి విసిరి, విశ్వనాధరావు కూడా సిగరెట్ వెలిగించుకున్నాడు. బాహ్య ప్రపంచంలో ఏమి జరుగుతున్నదీ వాళ్ళు ముగ్గురికీ తెలియడం లేదు. వెంకట్రామయ్య చెప్పడం ప్రారంభించాడు.

"బంగారు రాజు జీవితంలో ఎన్నో పాపాలు చేశాడు. మంచి పని ఒక్కటీ ఎప్పుడూ చేయలేదు. ఎందరి జీవితాలో అతని చేతుల్లో నాశనమై పోయాయండీ! ఎన్ని పాపాలు చేసినా అతనెప్పుడూ పశ్చాత్తాప పడలేదు. పాపాలు చేయడమే పనిగా పెట్టుకున్నాడు. ఇంక సింగడి దుర్మార్గాలు ఏమని చెప్పేది!? ఇవన్నీ మాతాత చెబుతూ ఉంటే, నాకు భలేకోపం వచ్చేది. నేనే గనుక ఆ రోజుల్లో పుట్టి ఉంటే, బంగారు రాజు పీక కొరికి ఉందును. వాడి అన్యాయాలు మాసిపోను! వాడిది గుండెకాదు— రాయి" పళ్లు పటపట లాడిస్తూ అన్నాడు వెంకట్రామయ్య.

విశ్వనాధరావు విసుగ్గా అన్నాడు— "కథ చెప్పండి"

"ఆఁ ఆఁ.... అదే చెబుతున్నా— ఆ చిన్నది పాపం— ఎక్కడి నుండో గుర్రాల వర్తకుల కూడా వచ్చింది. వయస్సులో చిన్నదే కాని ఆపిల్లకు పెళ్లైపోయింది. ఒక పాపాయి కూడా. అర్ధరాత్రి వేళ ఆ పిల్లకు మత్తు మందు పెట్టి ఎత్తుకొచ్చాడు సింగడు. తెచ్చి, మేడమీద గదిలో పడవేశాడు, పాపం! ఆ చిన్నదానికి మెలకువ వచ్చి చూస్తే, ఎక్కడో గుర్తు తెలీని చోట— అర్ధరాత్రివేళ— భయం వేసింది. భయం కాదండీ మరి! ఇప్పుడు— ఈ స్థలంలో ఎన్నిపాపాలు జరిగాయో అంత దట్టంగా చీకటి ఉంది. ఈ చీకట్లో మనకెంత భయంగా ఉంది! ఆడపిల్ల పాపం— సింగడు వెళ్లిపోగానే బంగారు రాజు పట్టెమంచం దిగకుండానే "పిల్లా!" అని గావుకేక పెట్టాడు. ఆ కేక విని గజగజ వణికి పోయిందా పిల్ల. మంచం దిగి మహారాజు పక్క గదిలో అడుగు పెట్టాడు. ఆ పిల్ల వణకుతూ ఒక మూలకు ఒదిగింది....

మూల కొదిగిన ముద్దు గుమ్మను చూచి ముచ్చట పడ్డాడు బంగారురాజు. మూతి మూడు వంకరలు తిప్పుతూ నవ్వాడు— మురిపెంగా.

"చిన్నదాన! భయమెందుకే?" అని పరామర్శించాడు.

ఆ చిన్నది భయంతో ముడుచుకుపోయి, మరింతగా గోడకు అతుక్కు పోయింది.

"ఏమే నీ పేరు—"

చెప్పలేదు.

"చెప్పవేమే సింగారీ!"

వణకే గొంతుతో— "నీల...." అన్నది.

"నీల" అని, నవ్వాడు రాజు. ఆ నవ్వు నీల గుండెల్లో పిడుగులా పడి, ప్రతిధ్వనించింది.

"నిన్ను చూసినది మొదలు నిలవదేమే నా మనసు? నీవు సింగారివి సుమ! బంగారు బొమ్మవు గద! ఊఁ— పలకవేమే...."

భయాందోళనలతో సతమతమై పోతూ నీల ఏమని మాట్లాడుతుంది!? గొంతు యెండి పోతున్న దామెకు. గుండెల వేగం అధికమవుతూ ఉంది. ఈ పులిబారి నుంచి తప్పించుకునే దారేది? ఆమెకు అర్థం కావడం లేదు— బంగారు రాజు మరీ దగ్గరగా వస్తున్నాడు.

"ఆగు—" వణకుతూనే అంది నీల. ఆగలేదు రాజు. మరో అడుగు ముందుకు వేశాడు. నీలకు ఏం చేయాలో పాలుపోలేదు. వేటగాడు తనపైకి వస్తున్నాడు. గజదొంగ తన మీదికి వస్తున్నాడు. తన దగ్గర యౌవనధనమున్నది. కాని, అది అప్పటికే తన భర్తకు అంకితం చేయబడింది. తనలోని అనురాగం తన భర్తకు, పసిబిడ్డకు పంచి ఇచ్చింది. ఇక ఏమి మిగిలిందని ఈ దుర్మార్గుడు తన మీదికి వస్తున్నాడు? బంగారు రాజు చేయి ముందుకు చాచాడు.

"రావే— వరాల కూన!"

వరాలకూన అందలేదు. ఒడుపుగా గోడ మూల నుంచి, అటువేపు, గుమ్మం దగ్గరకు పరుగెత్తింది. గబగబ గది బయట పడి, మెట్ల దగ్గరకు వచ్చింది.

"ఆగవే పిల్లా! పారిపోకు— పారిపోయినా నువ్వు తప్పించుకోలేవు" అని అరిచాడు రాజు.

మెట్లమీద కాలు జారింది నీలకు. జరజర జారిపోయింది క్రిందకు. భయాందోళనలతో "అమ్మా!" అని గావుకేక పెట్టింది. నేలమీద పడి, మరి లేవలేక పోయింది పిల్ల. లేవాలని ప్రయత్నించి

రక్త సిక్తాలయిన అంగాలతో మూలుగుతూ ఉన్న పీలను సమీపించాడు రాజా.

"పారిపోదా మనుకున్నావటే బంగారు బుజ్జీ !" అన్నాడు కకవిక నవ్వుతూ.

ఒళ్ళు తెలియలేదు పీలకు. ఎక్కడలేని ఆవేశమూ ముంచెత్తింది. ఆమె కళ్ళు చింత నిప్పు లయ్యాయి. ఆ ఆవేశంతో ఆమె లేచి నిలబడింది.

"రారా ! కోటిపల్లి సోమన్న నీ గొంతు కొరుకుతాడు రారా ! ఒరే ! సోమన్న దేవేరి రాజేశ్వరమ్మ నీ కళ్ళు పీకేస్తుంది రారా ! కోటిపల్లి ముత్యాలమ్మ నిన్ను మింగుతుంది—" అంటూ వీరావేశంతో అరవసాగింది.

ఆ ఆవేశం చూచి బంగారు రాజా తబ్బిబ్బయ్యాడు. అతనిలో ఎన్నడూ లేని ఒక భయరేఖ లీలగా మెరవసాగింది. ఇంత మంది స్త్రీలు తన కామాంతి అయ్యారే గాని, ఏ ఒక్కరూ తనకింత భయాన్ని కలిగించిన వారు కారు.

పీల ఇంకా శివమాడుతూనే ఉంది.

"రా ! రా ! అలా చూస్తూ నిలుచున్నావేం ? నీ పీక నులిమి చంపుతా ! రారా !"

ఆమె దగ్గరకు పోవడానికే అతనికి భయమైంది. అయినా, మనిషికి ఒకవిధమైన పిచ్చిధైర్యం ఉండడం సహజం. ఆ పిచ్చి ధైర్యంతోనే బంగారు రాజా ముందడుగు వేశాడు.

రాజా దగ్గరకు వస్తుంటే పీల కళ్ళు ఎర్రని జ్యోతులయ్యాయి. ఆమె వీరతాండవమే చేస్తున్నది.

"బిడ్డతల్లిని నన్ను తెచ్చావు. కూటికి లేని దానిని నేను. అయినా కులంలేని దానను కాను. నన్ను బలి చేయ పూనుకున్నావు గద ! రా ! నా శరీరంపై నీ వ్రేలు పడితే చాలు— నువ్వు రక్తం కక్కుకుంటూ చచ్చేలా ముత్యాలమ్మ చేస్తుంది— రా !" అని అరచింది పీల.

బంగారురాజా నవ్వలేదు. పిచ్చి ధైర్యంతో పీల దగ్గరకు నడిచాడు. ఈ సారి బిగ్గరగా నవ్వేవంతు పీలదే. ముత్యాలమ్మలా నవ్వింది. ముల్లోకాలూ వణికేలా నవ్వింది. రాజా పీలకొప్పును చేత్తో పట్టుకున్నాడు. రెండవ చేత్తో ఆమె నడుము బిగించాడు.

*  *  *

సరిగ్గా పిడుగు పడింది. ఆ పిడుగు పాటుకు ముగ్గురూ భయపడ్డారు.

"పిడుగు పాటుకు చెట్టులాగా 'అమ్మో !' అని అరుస్తూ పడిపోయాడు బంగారు రాజా. అతని నోటి నుంచి రక్తం కారింది. గిజగిజ తన్నుకు చచ్చాడు...."

కల్పన ఆత్రంగా అడిగింది— "మరి— పీల ఏమైంది ?"

"పీల ఏమైందో ఎవ్వరికీ తెలీదు. ఆ తరువాత ఈ కోట పాడుబడి పోయింది. ఈ ప్రాంతాలకే ఎవ్వరూ రావడం మానివేశారు. పీల ఇప్పటికీ ఈ కోటలోనే తిరుగుతుందని ఇలాగే అరుస్తూ ఉంటుందని చెప్పుకుంటూ ఉంటారు."

"అయితే, పీల ఇంకా ఈ కోటలోనే ఉందంటారా?" అని అడిగాడు విశ్వనాథరావు ఉత్సాహంతో.

"పీల బ్రతికి ఉందని అనుకోడం కన్న, ఆమె ఆత్మ ఈ కోట చుట్టూ తిరుగుతూ ఉందని అనుకోడం మంచిదేమో ! ఇన్నేళ్ళ తరువాత పీల బ్రతికి ఉంటుందనడం పిచ్చితనం కదండీ !"

"వెయ్యేళ్ళు బ్రతికినవాళ్ళ సంగతేమిటి ? ఇప్పుడు వినిపించిన కేకలు చూస్తే— పీల బ్రతికే ఉందనుకుంటున్నాను...." అన్నాడు విశ్వనాథరావు.

వర్షం కొంచెం తగ్గుముఖం పట్టింది. విశ్వనాథరావు టైమ్ చూచుకున్నాడు. పదకొండు గంటలు దాటింది.

"సుందరపల్లిలో మేము బయలుదేరేసరికి ఆకాశం నిర్మలం ఉంది. అకస్మాత్తుగా తుఫాను ముంచుకు వచ్చింది. దానికి తోడు మా కారు ట్రబుల్ ఇచ్చింది. ఎవరైనా మెకానిక్ వస్తేనే గాని అది బాగయ్యే వీలులేదు. ఈ పరిస్థితుల్లో మేము ఈ రోజుకు కాకినాడ చేరుకోవడం అసంభవం" అని నిట్టూర్చాడతను.

"ఫర్వాలేదు— ఈ రాత్రికి ఇక్కడే నిద్ర పోవచ్చు మీరు. ఏమైనా తినుబడి పదార్థాలు తీసుకు వస్తాను. ఒక రెండు ఫర్లాంగుల దూరంలో ఒక అంగడి ఉంది. ఆ అవ్వ దగ్గర ఏమైనా వేయించిన శనగలు వగైరా దొరుకుతాయి. పాలు కూడా తీసుకు వస్తాను...." అని లేచాడు వెంకట్రామయ్య.

విశ్వనాథరావు అతని ముఖంలోకి చూచాడు.

"మీరు అనవసరంగా శ్రమ తీసుకోవద్దు. అపరిచితులైనా ఆత్మబంధువుల్లా ఈ భయంకర నిర్జన ప్రదేశంలో కొంచెం ఆదరాన్ని చూపించారు. ఇంతకన్న మాకేమి కావాలి ? ఈ అర్ధరాత్రి వేళ ఆకలేమిటి ?" అన్నాడు.

వెంకట్రామయ్య గొడుగు విప్పి— "ఏం ఫరవా లేదండీ ! గోదావరిని చూడాలని వచ్చి, కోటలో చిక్కుకున్నారు. మా ఇల్లైతే చాలా దూరంలో ఉంది గనక, భోజనాల ఏర్పాటుకు వీలుకలగదు. అందుచేత, కనీసం ఈ మాత్రమైనా చేయనీయండి. కొంచెం జాగ్రత్తగా ఉండండి— పది నిమిషాల్లో తిరిగివస్తాను." అని చెప్పి, మరి చెప్పేదేమీ వినిపించుకోకుండా అతను బయటికి వెళ్లిపోయాడు.

ఒక దీర్ఘనిశ్వాసం విడిచి, విశ్వనాథరావు కల్పన ముఖంలోకి చూచాడు. ఆమె భయాందోళనలు ముప్పిరిగొన్న శిల్పంలా కూర్చొని ఉంది. ఆతురతో ఆమెను చూచిన అతని పెదవులపై దరహాసమువం విరిసింది. ఆమె భుజం మీద చేయివేసి, "భయపడుతున్నావా ? కల్పనా !" అని అడిగాడు.

కల్పన నిశ్శబ్దంగా కనులెత్తి, అతని కళ్ళల్లోకి చూచింది. విశ్వనాథరావు ఆమె నుదుట పడి ఉన్న జుత్తును స్పృశిస్తూ— "ఇంత చక్కని సన్నివేశం సాధారణంగా జీవితంలో ఎదురు పడదు. ఆయన చెప్పిన కథ ఎంత చిత్రంగా ఉంది ! ఎన్నో కథలు చదివాను. ఆ కథల్లో మాదిరిగానే భయంకరంగా ఉంది ఈ కథ కూడా. అవునా !" అన్నాడు.

ఆమె మౌనంగానే ఉండి పోయింది.

గాలి వేగంగా వీచి, సన్నగా వెలుగుతున్న క్రొవ్వత్తి ఆరిపోయింది.

"అబ్బ ! చీకటి—" అంది కల్పన, విశ్వనాథరావు దగ్గరగా జరిగి.

బయట వర్షం తగ్గిపోయింది. చెట్ల మీద నుంచి క్రిందికి పడే నీటిబొట్లు క్రింద పరుగెత్తే నీటిలో పడి శబ్దిస్తున్నాయి. ఆ టపటప శబ్దం ప్రకృతి దేవత హృదయ చలన శబ్దంలా భయంకరంగా ఉంది.

దూరం నుంచి నిర్జన ప్రదేశపు చల్లని గాలి మెల్లగా ప్రాకి వస్తోంది. ఎక్కడా పిసరంతైనా వెలుగు కనిపించడం లేదు. కల్పన విశ్వనాథరావులో కలిసిపోయి— "నాకేవో భయంగా ఉంది. ఈ ప్రక్కనే ఎవరివైనా ఇల్లుంటే, అక్కడికి చేరుకోవడం మంచిది" అన్నది, మెల్లగా.

విశ్వనాథరావు ఆమె భయం చూచి, మెత్తగా నవ్వాడు.

"భయ మెందుకూ నీకు— ఊఁ.... నే నుండగా నీకు భయమెందుకు చెప్పు...." అన్నాడు.

ఒక్క క్షణం నిశ్శబ్దం వహించి, "క్రొవ్వత్తి వెలిగించండి...." అన్నదామె.

విశ్వనాథరావు క్రొవ్వత్తి కోసం వెదికాడు. అది చేతి కందినట్లే అంది, జారిపోయి, క్రింద నీటిలో పడి బుడుంగు మంది.


"ఇది నాతో వేళాకోళమాడి, క్రిందకు జారింది" అన్నాడు, దగ్గరున్న టార్చికోసం వెదుకుతూ.

టార్చిలైట్ వెలుగులో క్రిందకు చూస్తే— ఏముంది ?— అంతా నీరు. ఆ నీటిలో క్రొవ్వత్తి దొరకడం కష్టం.

కల్పన నీరసంగా నవ్వింది. నవ్వి, అన్నది గద— "నాకు చాలా సరదాగా ఉన్నట్లుంది...."

"ఒళ్ళు గగుర్పొడుస్తోంది. పిచ్చి ఉత్సాహం కలుగుతోంది." అన్నాడతను.

కప్పలు బెకబెక లాడుతున్నాయి. వాన తల్లి పెళ్లికి బాకా లూదుతున్నాయి కాబోలు ! కోటలో సవ్వడి.



[illegible] వినిపించింది విశ్వనాథరావుకు. ఆ [illegible] కల్పనకు వినిపించకుండా— కూనిరాగంతో ప్రారంభించి, గ్గయ్యలా పన్నాయి పట్టాడు. రాగధార రంజుగా ప్రవహిస్తున్నది. రాగం సాగుతున్నదే కాని, మనసేమో కోటలోనే ఉంది. లీల బతికే ఉన్నదా ? లేక లీల తాలూకు ఆత్మ ఈ కోటలో తిరుగాడుతున్నదా ? ఒకసారి లీలను గాని, లీల ఆత్మను గాని చూస్తే.... వెర్రి ఉత్సాహంతో విశ్వనాథరావు లోలోపల కేరింతలు కొట్టుకున్నాడు.

ఉన్నట్టుండి విశ్వనాథరావు రాగాలాపన ఆపి, జేబులు తడుముకుని—"అరె! నా పర్సు ఏమైంది ?" అన్నాడు.

కల్పన కంగారుగా చూచింది అతని వంక.

"సరిగ్గా చూడండి— ఏమవుతుంది ?" అన్నది.

అతను జేబులన్నీ వెదకి— "లేదు కల్పనా ! ఏమైందో అర్థం గాకుండా ఉంది" అన్నాడు ఆలోచిస్తూ.

"కారులో మరచిపోయారేమో !"

చిక్కు ప్రశ్నకు సమాధానం లభించినట్లు—

"అవునవును. కారులోనే మరచి పోయి ఉండవచ్చు. అన్నట్టు, కారు బయటే ఉంది. చెట్లేమైనా కూలి పడతాయేమో ఏమో.... ఇక్కడకు తీసుకు వస్తే బాగుండేది." అన్నాడతను.

"ఇక్కడి కెట్లా ?— ఈ సీటు...."

"అయితే— బయట వాకిలిలో పెట్టినా బాగుంటుంది. ఒక్క పది నిమిషాల్లో కారు క్షేమంగా ఇక్కడికి తీసుకువస్తాను— నువ్వు అనుమతిస్తే..."

విశ్వనాథరావు వంక కల్పన ఆయోమయంగా చూచింది. అతను ఆమె చేతికి టార్చ్ లైట్ అందిస్తూ— "కారులో మరో టార్చ్ ఉంది. ఇది నీ దగ్గర ఉంచుకో— కొంచెమైనా భయం వద్దు. పదంటే పదినిమిషాల్లో నీ దగ్గరకు తిరిగి వస్తాను. కారుకు లాక్ చేయలేదు గనుక— పర్సు సంగతి భయంగా ఉంది. లేకపోతే— అసలు.... ఈ రాణి వారిని ఒంటరిగా విడిచి వెళ్లేవాడినా ? మహారాణీ వారు నన్ను క్షమించాలి—" అన్నాడతను.

# కల్పన

కల్పన ఒకవైపు భయపడుతూనే— మరోవైపు విశ్వనాథరావు మాటలకు నవ్వింది. అతను లేచి, మరాయి మోకాళ్ళ వరకూ మడచుకున్నాడు. ఒకసారి కల్పన వంక నవ్వుతూ చూచి ప్రక్కనే ఉన్న రాళ్ళ మీదుగా బయటికి నడిచాడు. వర్షం సీటు దాదాపు రాళ్లను కనబడకుండా చేస్తున్నది. కాలితోనే దారి తడుముకుంటూ, ఆ చీకటిలో విశ్వనాథరావు కారు వరకూ వచ్చాడు. నిజానికి అతని జేబులో పర్సు ఉండనే ఉన్నది. కారు డోర్ తెరచి, బ్యాటరీ లైట్ తీసుకున్నాడు. తిరిగి డోర్ మూసి, ఒకసారి గర్వంగా నవ్వుకున్నాడు. అతనికేమో చెప్పలేనంత సంతోషంగా ఉన్నది. సహజంగా సాహస కార్యాల యెడల తనకున్న ఆసక్తికి అనువైన అవకాశం దొరికింది. కన్ను పొడుచుకున్నా కనిపించని ఈ చీకటిలో, ఈ నిశ్శబ్దంలో, మనుష్యమాత్రుడన్న వాడెవడూ ఈ సమయాన లోపలికి ప్రవేశించడానికి భయపడే స్థితిలో— తను నవ్వుతూ ధైర్యంగా 'లీల' కోసం కోటలో అడుగు పెడుతున్నాడు. తన ధైర్యం తనకే గర్వకారణంగా ఉంది.

ఈ విధంగా ఆలోచన చేస్తూ, అతను అటువైపు నుంచి కోటలోపలికి వెళ్లడానికి వేగంగా నడవసాగాడు. ఎడమ చేతి వేపున ఒక వంద గజాలు నడిచాక, అక్కడంతా జిల్లేడు చెట్లు అలముకుని ఉన్నాయి. కోట గోడ దాదాపు అక్కడ దాదాపు కూలి పోయింది. ఆ శిథిలాల మీద నుంచి విశ్వనాథరావు లోపలికి ప్రవేశించాడు.

అక్కడ ఒక చిన్న గది. పిచ్చి పిచ్చి మొక్కలతో, ఎత్తుగా పెరిగిన గడ్డితో భయంకరంగా ఉంది. ఆ అల్లిబిల్లి మొక్కల మాటున పాములే కాదు చిరుత పులులైనా కాపురం చేయవచ్చు. కుళ్లిన ఆకుల వాసన గమ్మత్తుగా అతన్ని చుట్టు ముట్టింది. విశ్వనాథరావు ముక్కు మూసుకుని, పది గజాలు [illegible] కాని కాలుకొని, వున్నది దారి అతన్ని నడిపించుకుపోయింది.

సగం కూలిన గోడలతో, త్రుప్పు పట్టిన దర్వాజలతో, చివికి పోయిన గుడ్డలతో, విరిగిన పుల్లలతో నాలుగైదు ఇటికలతో నానా గందరగోళంగా ఉన్న ఒక గదిలో నిలబడి అతను ఆ గోడలను, గోడల మూలలను, పైన ఆకాశాన్ని చూచాడు. లైటు నాలుగు మూలలా ప్రసరించింది.

ఒక మూల— మిణుకు మిణుకు మంటూ— నల్లగా— ఏమిటది ! మనిషి కళ్లవలె— బావురు పిల్లి దొంగకళ్లలా. లైట్ ఆర్పి, మళ్లీ వెలిగించాడతను. మరింత ప్రకాశమానంగా— నల్లగా— చుట్టగా— కాంతిలో బుస్సున తలెత్తి....

పకపక నవ్వి, "పాము...." అన్నాడు విశ్వనాథరావు, బిగ్గరగా.

ఆ సమయంలో అతన్ని, పాములు కాదు— చిరుత పులులు గాదు— సింహాలైనా అవరోధించలేవు. ఆ కోటలో లీల ప్రేతాత్మ తిరుగుతూ ఉంది. అది నిజమని నమ్మడానికి లీలను అతను చూడాలి. అంతే ! అంతవరకూ, అతన్ని పట్టి ఆపగల శక్తి దేనికీ లేదు.


ఆ నాలుగు గోడల మధ్య నుంచి, ఒక అడుగు ముందుకు వేసి, విశాలమైన మైదానంలోకి వచ్చాడతను. బ్యాటరీ లైట్ వెలుగు దూరంగా ప్రవహించింది. ఆలోచిస్తూ చూస్తే ప్రస్తుతం తను చూచిన భవనానికి, కోటకు చాలా దూరం ఉన్నదనిపించింది విశ్వనాథరావుకు. దాదాపు నూటయాభై గజాల దూరం నడిస్తేనే గాని ఆ కోట రాలేదు. కోటకు మూడంతస్తులున్న జాడ. శిథిలావస్థలోనూ బాగానే కనిపిస్తూ ఉంది. పై అంతస్తు నామకార్థమైనా లేదు గాని— రెండవ అంతస్తు అక్కడక్కడ బాగానే ఉంది. ముందు తాను కూర్చున్న సింహద్వారం ఇక్కడికి కుడి చేతివైపున నూరు గజాల దూరంలో ఉండవచ్చునని అనుకున్నాడతను.

సాహస కార్యాల యెడ మక్కువ అందరికీ సహజమే గాని అంతటి స్థైర్యం అందరికీ అలవడదు. కటిక చీకటిలో, గాలివాన రాత్రి, అంతకు మున్నెన్నడు చూడని నిర్జనమైన కోటలో— ప్రేతాత్మగా తిరుగాడుతున్న లీల కోసం ఎవ్వరు గాని వ్యర్థ ప్రయత్నం చేయబోరు. అందునా, కల్పన ఒంటరిగా బయట కూర్చుని ఉన్నది.

విశ్వనాథరావు నిలబడి చెవులు రిక్కించి విన్నాడు. ఘల్‌ఘల్ గజ్జల సవ్వడి— తనకు చాలా దగ్గరగా— తన ముందు నుండే వెళుతున్నట్లు— అతను లైట్ వెలిగించకుండానే కళ్లింత చేసుకుని చూచాడు. చీకటి మరింత నల్లగా కనిపించింది తప్ప మరేమీ కనిపించలేదు. గజ్జల సవ్వడి గబగబ ముందుకు పరుగెత్తింది. దూరంగా వెళ్లి, కుడివేపుకు మళ్లింది.

ఒక్క క్షణం అతను గజ్జల సవ్వడిని అనుసరించి, లీలను, లీలనడకను వూహలో నిలుపుకున్నాడు. లీల బతికి ఉండక పోయినా, ప్రేతాత్మకూ లీల రూపమే ఉండాలని అతని భావన. లీల— సహజ [illegible] వర్ణం గలది. ముఱుకైన దక్కని

46 వ పేజీ చూడండి



నా పేరు "అరిగినారిటుకు" తెనుగా నాశనం చేస్తారని— అనవసరంగా ఒక నిరపరాధిని (ఈ విష యంలో) అనుమానించినందుకు !

అసలు ఇంతకీ పెళ్ళివారొచ్చేటప్పటికి రెండువందల యాభై రూపాయలు అతడు ఎక్కడనుండి తెచ్చాడు ?

ఏమో ?

అయినా.....చిన్న మొదటి తారీఖుగా — ఎవడి కావాలి ?!

నవ్వు వచ్చింది రంగనాథరావుగారికి.

చాలా గమ్మత్తుగా ఉన్నది ఇదంతా!

ఆయన రంగడుంటున్న ఇంటి సమీపంలోకి వచ్చే టప్పటికి ఆయనలోని వింత ఆలోచనలన్నీ మాయమయినయి — మనిషిని తెలియని సిగ్గు ఆవరించింది!

రంగడికి ఏం చెప్పాలి. ఎలా చెప్పాలి అనే విష యంమీద ఆలోచనలు ముసురుకున్నాయి.

తను అతడిని మానసికంగా కష్టపెట్టినందుకు క్షమాపణ కోరుకోవాలి గూడా!

పడిపోయిన మొండి గోడల సందునున్న రంగడి ఇంటి ముందుకు వెళ్ళారు.

అడుగులు దగ్గరకు చేసిఉన్నాయి.

గుండె వేగంగా కొట్టుకుంటోంది.

"రంగడూ!....."

"......"

"రంగడూ......!" కాస్త కంఠం హెచ్చించారు.

ఆ పెంకులు రంగడు ఉంటున్న భాగపు తలు పైతే తెరుచుకోలేదుగాని, పక్క భాగపు తలుపు

# అతడి నిజాయితీ

తెరుచుకుంది. అందులోనుండి గళ్ళలుంగీ కట్టుకున్న మధ్య వయస్కుడొకడు బయటకువచ్చి హెడ్మాస్టరు గారిని చూస్తూనే ఆశ్చర్యపోతూ "మేష్టారూ! మీరా?" అన్నారు.

"రంగడు ఇంట్లో లేడా?"

"లేడు మేష్టారు......పెళ్ళివారొచ్చాకే కుటుం బాన్ని తీసుకొని ఈవూరు విడిచి వెళ్ళిపోయాడు!... మీకేదో ఉత్తరం గూడా ఇయ్యమని ఇచ్చి వెళ్ళాడు. ఇంకా స్కూలుపోయి ఇద్దామనుకుంటున్నాను......" అంటూనే వెనక్కు తిరిగి లోపలి కెళ్ళాడు.

మేష్టారికి శ్వాస ఆగిపోతుందేమోనన్నంత భయం వేసింది...ఇదేమిటి....మరుక్షణంలోనే చేయి జేబు లోని పర్సును, పర్సులోని డబ్బును పరిశీలించేయ సాగింది!

అతడు లోపలనుండి కాగితం తెచ్చి ఇచ్చాడు. ఆయన ఆదుర్దాగా విప్పి చదువుకోసాగారు......

"మాష్టారూ!

నాకో ప్రత్యేకంగా ఈ ఉత్తరం వ్రాయటా నికి ఏ కోరికా లేకపోయినప్పటికీ, ఏదో నాకు తెలి యని శక్తి నాచేత వ్రాయిస్తోంది.

నమస్కారం అంటే అంతే మాష్టారూ!......అంతే!

ఈ ఉత్తరం నేను ఎవరిని విమర్శించే ఉద్దే శ్యంతో వ్రాయటంలేదు......నాలోని బాధను కాగితంమీద పెడుతున్నాను.

నేనూ కాస్తో కూస్తో చదువు వెలిగించాను..... కాని ఒకసారి వీరబాటున బురదలో కాలు వేయటం

జరిగింది......దానిని ఈనాటికీ నేను తీసుకోలేక పోతున్నాను ...... ఒక్కొక్కసారి తీసుకోటానికి ప్రయత్నించినా పరిస్థితులు తిరిగి దాంట్లోనే తోసేస్తున్నాయి.....నేనేం చేయను మాష్టారూ!.... ఒకసారి మీతో అన్నట్లుగా నా జీవితం ఒకదురదృష్టం!...

మీకు తెలియకపోవచ్చు......మీ పర్సును నేను మాత్రం తీయలేదు.....నాకు తెలిసినంతవరకు ఆ బస్సులో మీ పర్సు తీసుకోగలవాడు లేడు... మరెలా పోయిందో నాకూ ఆగమ్యగోచరంగానే ఉన్నది..... లేకపోతే అది అంతకుముందే పోయి ఉండవచ్చు!

ఏమైనా కానీయండి...... ఈ ప్రదేశాన్ని వదిలితేనైనా కొన్ని రోజులుగా కొత్త జీవితంలో కాలు పెడదామనుకుంటున్న నాకు విముక్తి లభించ వచ్చు!......అందుకనే ఈ వూరిని వదిలిపెట్టాను...

మీరు నా పిల్లవాడికి రెండు సంవత్సరాలుగా చదువు చెబుతూ ఎంతో సహాయం చేశారు.... ఈ రోజుల్లో ఒక పైస జీతం లేకుండా గడవటం ఎంత దుర్భరమో నాకు తెలుసు మాష్టారూ!.... అందుకే మీరు పోగొట్టుకున్న రెండు వందలయాభై రూపాయలు నా వాడి చదువుకు ప్రతిఫలంగా పంపాను!

ఈ వూరిని విడిచి పోతుంటే నాకు ఒక్కటే తృప్తి మాష్టారూ!......ఒకరికి కష్టంలో ఉపయోగ పడగలిగానే— అందునా అది పాపిష్టి ఆదాయంతో కాదనే!......

సెలవ్ మాష్టారూ......రంగడు. ★

# కల్పన

16 వ పేజీ తరువాయి

నములు గంది. సన్నని చిన్న ముక్కు. గుండ్రని బుగ్గ లు. చిన్న వదనం. తీర్చి దిద్దిన అవయవ సౌష్ఠ వంతో, సన్నని నడుముతో విడుగాటి పీల, సిరం రంగు చీరతో, సిరం రంగు రవికతో వ్యాహాతో మెదిలి అతని ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది.

గబగబ ముందుకు పరుగెత్తాడతను. కుడి వైపుకు మళ్ళి ఒక క్షణం ఆగాడు. గజ్జెల సవ్వడి వినిపించలేదు. వూపిరి బిగపట్టి విన్నాడు. వూపిరి వినపడితే గజ్జెల శబ్దం వినిపిస్తుందని వేరేలా ప్రశ్నించడం లేదు. ముందుకు చూశాడు. వెనక్కు చూశాడు.

ముందు మెట్లు కనిపించాయి. దబదబ మెట్లె క్కాడు. పై మెట్టు కాలికి చల్లగా తగిలింది. విశ్వనాథరావుకి ఒళ్ళు గగుర్పొడిచింది. పెదిమలు కట్టిన వంగి చేతితో తడిమి చూశాడు. వర్షపు నీటికి తడిసిన గడ్డ— పేల మీద చినిపించి కొట్టాడు. పై మెట్లెక్కి అక్కడి నుంచి చూస్తే, ఎవరూ కనిపించలేదతనికి.

టార్చి వెలిగించాడతను. ఎదురుగ్గా— చూసి, ఒకసారి కళ్ళు మూసుకుని తెరిచాడు విశ్వనాథ రావు. అబ్బ! అతను స్తంభించి పోయాడు. మరొక్క అడుగు ముందుకు వేస్తే—ఏముంది! లోపలగా ఒక సొరంగంలోనికే అతను పడి ఉండే వాడు. ప్రమా దం తప్పింది. టార్చి వెలుగులో అతను చుట్టూ చూశాడు. దూరంగా సవ్వడి వినవస్తూ ఉంది. ఎడమచేతి వేపు మలుపు. లైటు ఆర్పి, వరవర ముందుకు పరుగుపెట్టాడు. ఎంతోదూరం పరుగెత్తి

పెట్టినా నిశ్శబ్దంగా, నిశ్శబ్దంగా ఉన్నది అక్కడ. మరేమీ కనిపించలేదు.

గజ్జెల సవ్వడి ఆగిపోయింది ? ఇదంతా తన భ్రమేనా ? ఊహించుకుని, వ్యర్థంగా తను ఇక్కడ తిరుగాడుతున్నాడా ? దెయ్యాల కథల మాదిరి తను ఒక ప్రేతాత్మ ప్రభావానికి లొంగిపోయి తన శక్తిని కోల్పోతున్నాడా ? చిత్రంగా ప్రశ్న వెనుక ప్రశ్న మొలకెత్తుతోంది అతని హృదంతరాన.

చిట్ట చివరకు ఒక గదిలో అతను నిలబడి, బ్యాటరీ లైటు వెలుగులో గదిని పరిశీలించాడు. ఆ గదిలో గది గోడకు వ్రేలాడుతున్న ఒక అద్దం తప్ప, మరే వస్తువూ లేదు. ఆ అద్దంలో విశ్వనాథ రావు తన ముఖం చూసుకున్నాడు. అబ్బ! ఎట్లా ఉంది తన రూపు! ? — తనకే భయం గొల్పుతూ ఉంది. జుత్తంతా చెదరి, బట్టలన్నీ అక్కడక్కడ తడిసి, చిరిగి.... ఖూనీ కోరు రూపం ప్రత్యక్ష మైంది అద్దంలో. ఏదో సాహసిక నవలలో రాజ కుమారుడిలా పకపక నవ్వుకున్నాడతను. జేబులో నుంచి దువ్వెన తీసి చకచక తల దువ్వుకున్నాడు. సన్నముగా మరేదో ఒక ఈలపాట కూడా పాడుకున్నాడు.

వెనక నుంచి ఎవరో సన్నగా నవ్వుతున్నారు. చటుక్కున వెనక్కు తిరిగి చూశాడు. నవ్వాగిపోయింది. ఎవరో స్త్రీ పరుగు పెడుతున్నట్లు గజ్జెల సవ్వడి మాత్రం వినబడింది.

"ఎవరది ?" అరిచాడు విశ్వనాథరావు.

ఎవరో స్త్రీ పరుగుపెడుతూ పకపక నవ్వుతూ

ఉంది. "ఎవరది" తిరిగి అరిచాడతను. అరుస్తూనే అతను ఆ వైపు పరుగు పెట్టాడు. ముందు గజ్జెల సవ్వడి— వెనుక విశ్వనాథరావు. ఒక గది నుంచి మరో గదికి— ఇట్లా పైన అంతస్థంతా పరుగులు పెట్టాడతను. గజ్జెల ధ్వని మెట్లు దిగుతూ ఉండగా విశ్వనాథరావుకు ఆయాసం వచ్చింది. కాళ్ళు పీక్కు పోతున్నాయి. ఊపిరందక వూపిరితో రొప్పుతున్నా డతను.

ఇక ముందుకు వెళ్ళలేనంత ఆయాసంతో అతను మెట్ల మీద కూలబడి పోయాడు. గజ్జెల శబ్దం ఏమయిందో అతనికి తెలియదు. ఆయాసంతో ఒగురుస్తూ, కళ్ళు మూసుకుని ఒక్క క్షణం నిరా లోచనగా, నిశ్శబ్దంగా ఉండిపోయాడు. ఆ నవ్వింది ఎవరు ? ఆ పరుగు పెట్టింది ఎవరు ? తన పెనుకు పకున నవ్వి, దూరంగా పారిపోతూ దాగుడుమూత లాడుతూండడంతో ఆమె ఉద్దేశ్యం ఏమిటి ? ఇంతకూ సిరం బ్రతికి ఉన్నదా ? ఆమె ప్రేతాత్మ నిరాకారంగా ఈ కోట చుట్టూ తిరుగుతూ ఉందా?

దిక్కులదిరే విధంగా— దూరం నుంచి— ఒక స్త్రీ ఆర్తనాదం వినిపించింది. మెట్ల మీద నిలబడి ఒక్క క్షణం ఆ ఆర్తనాదం ఎవరిదా అని ఆలోచించాడతను. భయవిహ్వలయైన ఒక స్త్రీ సన్నని కంఠస్వరం అది. విశ్వనాథరావు ఒళ్ళు జలద రించింది. అతనికి భయాన్ని కలిగించే ఆలోచన తట్టింది. తలా అతని మనో గగనాన కదలాడింది. ఆ కంఠం ఎవరిదో అతనికి తెలుసు. అతనిలో ఆత్రం హెచ్చుటకింది. వేగంగా మెట్లు దిగాడు. తను వచ్చిన దారినే బయటికి పరుగెత్తడం ప్రారం భించాడు. ఎంత వేగంగా పరుగెత్తాలన్నా అతని

అభిన్నంలో తరగాలని [illegible] లేదు. ఆయా సం అధికమవుతూ ఉంది. ప్రాపిత అందడంలేదు.

కోడదూకి బయటకు వచ్చాడు. కారు దగ్గర నుండి. సింహద్వారం చేవ్వు పరుగు [illegible]డు. మధ్యలో రాయి మీద కాలుజారింది. నిల్రదొక్కుకున్నాడతను. రాళ్లన్ని ఎలాగో దాటి సింహద్వారం దగ్గర నుంచి, టార్చిలైట్ వెలుగులో ముందు అరుగు మీదకు ఆత్రంగా చూశాడు.

[illegible] కుతూ కల్పన నిలబడి ఉంది.

"కల్పనా !" ఆత్రం ధ్వనింపజేసే కంఠ స్వరంతో అరిచాడు విశ్వనాథరావు. కల్పన వణికి పోతూనే ఉంది. భయం విహ్వలంగా అతనికి వంక చూచింది.

"ఏం— ఏమైంది ?"

కల్పన చూపులు నేల మీద పారాడాయి. విశ్వ[illegible] [illegible].

అక్కడ వెంకటాచలయ్య శవంలా పడి ఉన్నాడు. అతని కోట వెంట రక్తం కారుతూ ఉంది.

కోటలోంచి విచిత్రంగా, భయంకరంగా మాటలు వినిపిస్తున్నాయి.

"రా !రా ! ఏ పీక నులుముతా ! రారా ! కోటి కొల్లా. మాణిక్యాలన్ని నిన్ను మింగుతుందిరా !" ★

